క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో ఈనెల 11న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ ఎస్.మల్లికార్జున్ తెలిపారు. పోతన సబ్ స్టేషన్ మరమ్మతులు చేస్తున్నందున ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలు



వరంగల్: విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటాలే ఏఐఎస్ఎఫ్ ధ్యేయమని అఖిల భారత విద్యార్థి సంఘం (ఏఐఎస్ఎఫ్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదళ్ల శరత్ అన్నారు. పోచమ్మమైదాన్ రోడ్డులోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవ వాల్‌పోస్టర్లను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్ఎఫ్ పోరాడుతోందని చెప్పారు. ఈనెల 12నుంచి 31 వరకు 89వ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మౌటం శివకుమార్, రాజు, అభిరామ్, ప్రభాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయుడి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం



కాశిబుగ్గ: శ్రావణమాసం సందర్భంగా వరంగల్ కాశిబుగ్గలోని రంగనాథస్వామి దేవాలయంలోని దక్షిణముఖ ఆంజనేయస్వామి విగ్రహానికి శనివారం పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు.

క్రైస్తవ మతం స్వీకరించిన ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలి



హన్మకొండ అర్బన్: క్రైస్తవ మతం స్వీకరించిన ఎస్సీలకు ఎస్సీ రిజర్వేషన్ వర్తింపజేసేలా చట్టంలో సవరణలు చేయాలని వరంగల్ డయాసిస్ కమిషన్ సెక్రటరీ ఫాదర్ మాచర్ల నవీన్ డిమాండ్ చేశారు. హనుమకొండ కలెక్టరేట్ ఆవరణలో కథోలిక డయాసిస్ ఎస్సీ, బీసీ కమిషన్ ఆధ్వర్యంలో సభ్యులు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన చట్టం అమలుకు ఆటంకంగా ఉన్న 1950వ ప్రెసిడెన్షియల్ ఆర్డర్ పారా 3ను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ సురేష్ పాలిమేర, బొక్కా దయాసాగర్, ల్యాదెళ్ల జాన్సన్, కొట్టె అశోక్, కె.ప్రవీణ్, కె.వెంకటస్వామి, డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాల విజయవంతంలో కార్యకర్తలే కీలకం



కాజీపేట: వివిధ ప్రాంతాల నుంచి గణపతి ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా కార్యకర్తలు 16 రోజుల పాటు శ్రమించి పనిచేయాలని శ్వేతార్క ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు ఐనవోలు రాధాకృష్ణశర్మ సూచించారు. కాజీపేట స్వయంభు శ్వేతార్క మూలగణపతి దేవాలయ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్సవాలకు పండితులు, వీవీపీలు, కళాకారులు అధిక సంఖ్యలో వస్తారని తెలిపారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు సాయికృష్ణ శర్మ, మేనేజర్ రవి, పీఆర్వో మణిదీప్, అరుణ్, రాజ్‌మోహన్ పాల్గొన్నారు.

ఎంఈఓ పోస్టులు ప్రభుత్వ టీచర్లకే కేటాయించాలి

నయీంనగర్: ఎంఈఓ పోస్టులు ప్రభుత్వ టీచర్లకే కేటాయించాలని గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ (జీటీఏ) రాష్ట్ర అధ్యక్షుడు కాసం ప్రభాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ టీచర్లకు ఒక్క అర్బన్ పరిధిలో మాత్రమే ఎంఈఓ పదోన్నతులు ఇస్తామంటే ఎలా అని, అన్ని మండలాల్లో ఎంఈఓలుగా పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గం రవి, వరంగల్, హనుమకొండ అధ్యక్షులు ప్రకాశ్‌గౌడ్, గుజ్జ వెంకటేశం, పరమేశ్వర్, రాజేంద్రం, కిరణ్ ఉన్నారు

వైభవంగా బొడ్రాయి, బోనాల వేడుకలు



మడికొండ: బోనాలతో వస్తున్న మహిళలు



ఖిలా వరంగల్: విగ్రహాల ఊరేగింపు



రామన్నపేట: పూజలు చేస్తున్న పూజారులు

మడికొండ: రాంపూర్‌లో నాలుగు రోజులుగా బొడ్రాయి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం ఉదయం అమ్మవారికి ప్రజలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఆదివారం యాటపోతులను బలివ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు జాగర్లపూడి వెంకటరమణ శాస్త్రి, దేశ గురువు విజయభాస్కర్ రెడ్డి, దాసరి ధనుంజయరెడ్డి, బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కాగా, బొడ్రాయిని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నాయకులు దర్శించుకున్నారు.

ఏకశిల పాఠశాలలో..

మడికొండ: మడికొండలోని ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో శనివారం బోనాల వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బోనాలతో డప్పుచప్పుళ్ల మధ్య పోతరాజు విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో పాఠశాల ప్రాంగణానికి చేరుకున్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులకు తెలియజేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయని చెప్పారు. కార్యక్రమంలో డైరెక్టర్ సువిజారెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ కందికొండ భిక్షపతి, వైస్ ప్రిన్సిపాల్ తొటం దీపక్‌కుమార్, ఉపాధ్యాయులు ప్రతిమ, స్రవంతి, ఫాతిమ, వేణుగోపాల్, రత్నాకర్, మహేందర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్ఠాపన పూజలు

ఖిలా వరంగల్: వరంగల్ కరీమాబాద్ రోడ్డులో రెండోరోజు శనివారం మైసమ్మ తల్లి, పోతలింగన్న స్వామి, సహిత శిఖర కలశ ప్రతిష్ఠాపన పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో వేద పండితుడు పోలాజు భాస్కరాచార్యుల నేతృత్వంలో విగ్రహాలను పుర వీధుల్లో ఊరేగించారు. అనంతరం విగ్రహాలపై ధాన్యాధివాసం, పుష్పాదివాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు వొగిలిశెట్టి అనిల్‌కుమార్, గోనెల రాంప్రసాద్, కొమ్మిని రాజేందర్, కోదాటి శ్యాంసుందర్, కోరె కృష్ణ, మేడిది మధుసూదన్, శివమూర్తి, వొగిలిశెట్టి సంజీవ్, రాముల బాబు, వొగిలిశెట్టి ప్రవీణ్, సంతోష్‌కుమార్, వేముల రాధాకృష్ణ, గద్దం రమేష్, మాటేటి నరేందర్, వెంకటస్వామి, సంపత్, కొమ్మిని సురేష్, వంగరి సురేష్ పాల్గొన్నారు

పోచమ్మ ఆలయంలో..

రామన్నపేట: శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని వరంగల్ పోచమ్మమైదాన్ జంక్షన్ సమీపంలోని పోచమ్మ దేవాలయంలో ఆదివారం నుంచి ప్రారంభమయ్యే బోనాల పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కమిటీ అధ్యక్షుడు ఆకారపు మోహన్ తెలిపారు. శ్రావణమాసం మొదటి ఆదివారాన్ని పురస్కరించుకుని కుమ్మర పూజర్లు తొలి బోనం సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఈ ప్రాంత మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లిస్తారని వివరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మత్రిపల్లి రామయ్య, ఆకారపు భాస్కర్, ఆకారపు రామన్న, ఆనంద్, చక్రధర్, రమణయ్య, పూజాలు ఎగందుల బుచ్చమ్మ, రాజమ్మ, వరలక్ష్మి, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా అభియాన్



విగ్రహానికి పూలమాల వేస్తూ..



హసన్‌పర్తి: ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు, తదితరులు

వరంగల్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 10, 11వ తేదీల్లో హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమాన్ని వరంగల్ తూర్పులో చేపట్టినట్లు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ తెలిపారు. తిలక్‌రోడ్డులోని బాలగంగాధర్ తిలక్ విగ్రహాన్ని శనివారం శుభ్రం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశాయిపేట 12వ డివిజన్‌లోని సీకేఎం జంక్షన్ వద్ద జ్యోతిరావు పూలే విగ్రహాన్ని బీజేపీ ఓబీసీ మోర్చా నాయకుడు వెంకటేష్ ఆధ్వర్యంలో శుభ్రం చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సముద్రాల పరమేశ్వర్, సర్దార్ గోవింద్ సింగ్, అపురూప రజినీష్ నేత, తాబేటి వెంకట్‌గౌడ్, నోముల రతన్, గాదె భిక్షపతి, సిరిమల్ల తిలక్, సిద్దోజు శ్రీనివాస్, గుర్రపు రవి, పి.హరి, దిలీప్, ఏ.రవి తదితరులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా ప్రతిజ్ఞ

హసన్‌పర్తి: ఆగస్టు 15ను పురస్కరించుకుని తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేస్తామని విద్యార్థినులు ప్రతిజ్ఞ చేశారు. నగర శివారులోని సుమతిరెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో హర్ ఘర్ తిరంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్షక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.మహేందర్‌రెడ్డి, డాక్టర్ శశికుమార్, కె.రవికిరణ్, ఏఓ వేణుగోపాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఖిలా వరంగల్: జాతీయ జెండాలను ప్రదర్శిస్తున్న నాయకులు

ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

ఖిలా వరంగల్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఈనెల 13నుంచి 15వ తేదీ వరకు ప్రతీఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని బీజేపీ నేత కర్నే రవీందర్ పిలుపునిచ్చారు. ఈమేరకు వరంగల్ రంగశాయిపేటలో శనివారం జరిగిన సమావేశంలో జాతీయ జెండాలను ఆయన ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో అర్జున్, నాగరాజు, వాసుదేవ్, రాజు, రంజిత్, కార్తీక్ పాల్గొన్నారు.

చట్టబద్ధమైన సంస్థను ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న మానవతారాయ్

కేయూ క్యాంపస్: పొరుగు సేవల సిబ్బంది కోసం చట్టబద్ధమైన సంస్థను ఏర్పాటు చేయాలని తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి కోటూరి మానవతారాయ్ కోరారు. కాకతీయ యూనివర్సిటీలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో లక్షా 45వేల మంది ఔట్ సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారని, వారంతా పొరుగు సేవల సంస్థల చేతిలో రకరకాలుగా మోసపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల కోసం ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి రెండు లక్షల కొలువుల భర్తీకి చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సమావేశంలో నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మేడారపు సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సురాసి కృష్ణ, నిరుద్యోగ జేఏసీ కేయూ ఇన్‌చార్జ్ అభిరామ రమేష్, బాధ్యులు పల్లె శ్రీకాంత్‌రెడ్డి, స్కాలర్స్ తాళ్లపెల్లి నరేష్‌గౌడ్, గుండేటి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ యోగికి ఘన నివాళి



ప్రెస్ క్లబ్‌లో నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

నయీంనగర్: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో జర్నలిస్ట్ యోగి, ఆయన కుమార్తె ఆద్య మృతదేహాలకు జర్నలిస్టులు ఘన నివాళులర్పించారు. శుక్రవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్న జర్నలిస్ట్ యోగిరెడ్డి అలియాస్ యోగి, ఆయన కూతురు ఆద్య మృతదేహాలకు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో శనివారం ఉదయం పోస్ట్‌మార్టం జరిగింది. అనంతరం జర్నలిస్టుల సందర్శనార్థం ఇరువురి మృతదేహాలను ప్రత్యేక వాహనంలో హనుమకొండ ప్రెస్ క్లబ్‌కు తీసుకువచ్చారు. అనంతరం క్లబ్ నుంచి మృతదేహాలను జనగామకు తరలించారు. నివాళులర్పించిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, కార్యవర్గం, జర్నలిస్ట్ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట: కుమార్తెతో కలిసి ఆత్మహత్యకు పాల్పడిన జర్నలిస్ట్ యోగి, ఆయన కుమార్తె చిత్రపటాలకు మీడియా పాయింట్ సభ్యులు కాజీపేట చౌరస్తాలో శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం ప్రధాన కార్యదర్శి కె.రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో కోశాధికారి మాస్టర్ కుమార్, ఉపాధ్యక్షుడు ఆలువాల నరేందర్, డి.శివకుమార్, డి.రవీందర్, శ్యామ్ పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబాన్ని ఆదుకోవాలి

న్యూశాయంపేట: కుమార్తెతో సహా ఆత్మహత్య చేసుకున్న జర్నలిస్టు యోగిరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బి.చక్రపాణి డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో పార్టీ నాయకులతో కలిసి యోగిరెడ్డి భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం ఉంచి శనివారం నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గొడుగు వెంకట్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నూతన చట్టంలో కఠిన శిక్షలు



అవగాహన కల్పిస్తున్న సీఐ నాగబాబు

కేయూ క్యాంపస్: ట్రాఫిక్ నూతన చట్టంలో కఠినమైన శిక్షలు ఉంటాయని కాజీపేట ట్రాఫిక్ కంట్రోల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగబాబు అన్నారు. లైసెన్స్ లేకున్నా, వాహనానికి ఇన్సూరెన్స్ లేకున్నా, రాంగ్ రూట్‌లో ప్రయాణం చేసినా, సిగ్నల్ జంప్ చేసినా నూతన చట్టం ప్రకారం వాహనాదారులకు శిక్ష పడుతుందని హెచ్చరించారు. కాకతీయ యూనివర్సిటీలో ఎన్‌సీసీ పదవ బెటాలియన్ (తెలంగాణ) ఆధ్వర్యంలో ఎన్‌సీసీ కేడెట్లకు కాకతీయ యూనివర్సిటీలో క్యాంపు కొనసాగుతోంది. ఈ సందర్భంగా వారికి ట్రాఫిక్ నిబంధనలపై నాగబాబు అవగాహన కల్పించారు. ట్రిపుల్ రైడింగ్ చేయడం నేరమని, లైసెన్స్ లేకుండా వాహనం నడపకూడదని, వాహన యజమానులు పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని, హెల్మెట్ లేకుండా బైక్ నడపరాదని అన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ క్యాంపు కల్నల్ రామదుర్రై, లెఫ్టినెంట్ కల్నల్ రవిసునేరి, కెప్టెన్ డాక్టర్ సతీష్‌కుమార్, కెప్టెన్ డాక్టర్ సదానందం, సుబేదారి మేజర్ సుహాస్కందం, లెఫ్టినెంట్ గణేష్, సెకండ్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్, కెప్టెన్ డాక్టర్ సబిత బాలురెడ్డి, శాంతి, సుజిత, సీత, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి



నినాదాలు చేస్తున్న నాయకులు

విద్యారణ్యపురి: విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) కృషి చేస్తోందని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు అవారి శ్రీనివాస్ తెలిపారు. యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండలోని టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘం ఉద్యమ జెండాను శనివారం ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. 1974, ఆగస్టు 10న అధ్యయనం, అభ్యాసనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా యూటీఎఫ్ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర బాధ్యుడు బద్దం వెంకటరెడ్డి మాట్లాడుతూ అప్రెంటీస్ రద్దు, అప్రెంటీస్ నోషనల్ ఇంక్రిమెంట్ల సాధన, పీఆర్సీ రావటానికి ఇంకా అనేక సమస్యల పరిష్కార సాధనలో యూటీఎఫ్ క్రియాశీలక పాత్ర పోషించిందని అన్నారు. సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్, పెండెం రాజు, సుజన్ ప్రసాద్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు మేకిరి దామోదర్, జిల్లా కోశాధికారి కిరణ్‌కుమార్, బాధ్యులు గుండు కరుణాకర్, మోజెస్, సత్యనారాయణ, పాక శ్రీనివాస్, భాస్కర్‌రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వివస్త్రను చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించారు



నినాదాలు చేస్తున్న ఐద్వా నాయకులు

కాశిబుగ్గ: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన దళిత మహిళ సునీతను వివస్త్రను చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సీఐపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి బాధితురాలుకు న్యాయం చేయాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల డిమాండ్ చేశారు. ఏసిరెడ్డినగర్ సీపీఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో రత్నమాల మాట్లాడారు. బంగారం దొంగతనం పేరిట దళిత మహిళ సునీతను నాగేందర్ కుటుంబ సభ్యులు చిత్రహింసలు చేయడమే కాకుండా షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. దాంతో షాద్‌నగర్ పోలీసులు రాత్రి 8గంటల సమయంలో మహిళా పోలీసులు లేకుండానే సునీతను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించి వివస్త్రను చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో ఐద్వా నాయకులు సంగీత, భవాని, ఉదయశ్రీ, మంజుల, వాణి, జరీన, రాధక్క తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను నాటి సంరక్షించాలి



కాశిబుగ్గ: మొక్క నాటి నీళ్లు పోస్తున్న డీవైఎస్ఓ సత్యవాణి

కాశిబుగ్గ: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదపడతాయని, ఈక్రమంలో ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని వరంగల్ జిల్లా యువజన క్రీడల అధికారి టీవీఎల్ సత్యవాణి సూచించారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఓసిటీ స్టేడియంలో శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృక్ష సంపదతోనే మానవ మనుగడ సాధ్యమని అన్నారు. కోచ్‌లు, సిబ్బంది, వాకర్స్, క్రీడా సంఘాల బాధ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

శ్మశానవాటికలో స్వచ్ఛదనం – పచ్చదనం

మడికొండ: కాజీపేట మండలం మడికొండలోని వాల్మీకి బోయ శ్మశానవాటికలో శనివారం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చెత్తాచెదారాన్ని తొలగించి మొక్కలు నాటినట్లు వాల్మీకి సంఘం అధ్యక్షుడు బోగి లింగమూర్తి తెలిపారు. సంఘం సభ్యులు నిగ్గుల ప్రసాద్, బోగి కుమార్, పెనుకుల రవీందర్, బోగి కేదారి, రవి, గుడుగుల కుమార్ పాల్గొన్నారు.

మెడికల్ షాపులో చోరీ

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ సిద్ధార్థనగర్ ప్రధాన రహదారిపై ఉన్న ఓ మందుల దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తి చొరబడి కొంత నగదును అపహరించాడు. బాధితుడి కథనం ప్రకారం ప్రశాంత్‌నగర్ కాలనీకి చెందిన ఆకుల నర్సింహారావు 30 ఏళ్లుగా శ్రీసంతోష్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్‌ను నిర్వహిస్తున్నాడు. శనివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి ముఖానికి ముసుగు వేసుకుని మెడికల్ షాపు షెట్టర్‌ను వంచి లోపలికి వెళ్లి కౌంటర్‌లో ఉన్న నగదుతో ఉడాయించాడు. ఈ మేరకు నర్సింహారావు ఫిర్యాదు చేయగా, ఘటనా స్థలాన్ని పోలీసులు సందర్శించి విచారణ జరుపుతున్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి పెద్దపీట



తాటి మొక్కలు నాటుతున్న కార్పొరేటర్, నాయకులు

హసన్‌పర్తి: గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కార్పొరేటర్ జక్కుల రజిత అన్నారు. 55వ డివిజన్ భీమారంలోని శ్యామల చెరువు కట్టపై శనివారం తాటి, ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం నగరం విస్తరిస్తున్న క్రమంలో పట్టా భూముల్లో ఉన్న తాటివనాలు అంతరించిపోతున్నాయని తెలిపారు. దాంతో గీత కార్మికుల కుటుంబాలు ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈక్రమంలో చెరువు కట్టలపై తాటి, ఈత చెట్లు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వివరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జక్కుల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సారంగపాణి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మార్క రాజు, దేవస్థాన మాజీ ధర్మకర్త సంగాల చిన్న, యూత్ అధ్యక్షుడు చిట్టి, సంఘం నాయకులు దేశిని వీరస్వామి, సురేందర్, అటికం సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

ఆర్ఓఆర్–2024 బిల్లుపై నేడు చర్చ

కాళోజీ సెంటర్: వరంగల్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు నూతన ఆర్ఓఆర్–2024 ముసాయిదా బిల్లుపై చర్చ నిర్వహించనున్నట్లు తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ) అసోసియేట్ ప్రెసిడెంట్ మహ్మద్ ఇక్బాల్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ (డీసీఏ) అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు రాములు, సెక్రటరీ జనరల్ పూల్‌సింగ్‌చౌహాన్, ప్రధాన కార్యదర్శి పాక రమేశ్ పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిపాదించిన ముసాయిదా బిల్లుపై చర్చించి రైతులు, పట్టాదారులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఉమ్మడి జిల్లా టీజీటీఏ ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేశామని తెలిపారు. రైతులు, రెవెన్యూ ఉద్యోగులు, అడ్వకేట్స్, ప్రజలు హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

మంద కృష్ణమాదిగకు ఘన స్వాగతం పలకండి

నయీంనగర్: ఎస్సీ వర్గీకరణ సాధించి ఈనెల 13న హైదరాబాద్‌కు వస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగకు స్వాగతం పలకడానికి పార్టీలు, సంఘాలకు అతీతంగా మాదిగలు లక్షలాదిగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ విజ్ఞప్తి చేశారు. 54వ డివిజన్ డబ్బాల్ జంక్షన్ హనుమాన్ ఆలయ మైదానంలో శనివారం జరిగిన సమావేశంలో నూతనంగా ఎన్నికైన 54వ డివిజన్ కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, రాజు, అజయ్, నవీన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

ఖిలా వరంగల్: బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా ఉర్సు ప్రాంతానికి చెందిన బైరి నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు నియామక పత్రాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అందజేశారు.

కాశిబుగ్గ: బీజేపీ ఎస్సీ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా 18వ డివిజన్ క్రిస్టియన్ కాలనీకి చెందిన పోలెపాక మార్టిన్ లూథర్ నియమితులయ్యారు. ఈమేరకు పార్టీ అధ్యక్షుడు గంటా రవికుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

విజయానికి నాయకత్వ లక్షణాలు దోహదం

కాజీపేట రూరల్: విద్యార్థుల విజయానికి నాయకత్వ లక్షణాలు ఎంతగానో దోహదపడుతాయని కాజీపేట ఇన్‌స్పెక్టర్ వై.సుధాకర్‌రెడ్డి అన్నారు. కాజీపేట సెయింట్ గాబ్రియల్ స్కూల్ ప్రైమరీ సెక్షన్‌లో ఇన్వెస్టిచర్ సెరమని కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసం, పట్టుదలతో చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. డాక్టర్ గౌతమ్, స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ ఆంటోని పొలిశెట్టి, ఎస్సై లవన్‌కుమార్, బ్రదర్ స్లీవారెడ్డి, అకడమిక్ కోఆర్డినేటర్ రఘునాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామచందర్‌రావు సేవలు మరువలేనివి

న్యూశాయంపేట: హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి డీఎస్ రామచందర్‌రావు సేవలు మరువలేనివని రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు టి.శ్రీనివాస్‌రావు కొనియాడారు. రాంచందర్‌రావు హైదరాబాద్‌లో శనివారం తుదిశ్వాస విడిచారు. ఈమేరకు హనుమకొండ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎమ్మెల్యేను కలిసిన సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్

హసన్‌పర్తి: వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజును రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి శుక్రవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుబేదారిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నర్సింహారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సింగులాల్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ 66వ డివిజన్ అధ్యక్షుడు కిరణ్, బండారి సుమన్ పాల్గొన్నారు.

14న తూర్పుకోటలో నైట్ విజిల్ కార్యక్రమం



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

ఖిలా వరంగల్: ఈనెల 14న తూర్పుకోటలో నైట్ విజిల్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు తెలిపారు. వరంగల్ శివనగర్‌లోని తమ్మెర భవనంలో ఆల్ ట్రేడ్ యూనియన్ రౌండ్ టేబుల్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గన్నారపు రమేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంగుల దయాకర్, ఐఎన్టీయూసీ జిల్లా కార్యదర్శి పుల్ల రమేష్, ఏఐసీసీ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి, ఏఐటీసీయూ జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్, టీఎస్‌టీయూసీ కుసుమ శ్యామ్ హాజరై మాట్లాడారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు చెన్న కేశవులు, దామెర కృష్ణ, ఎండీ.యాకూబ్, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు రాజు, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఇన్‌చార్జ్ సెక్రటరీగా సాల్మన్‌రాజు

కాజీపేట రూరల్: కాజీపేట డీజిల్ కాలనీ రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఇన్‌చార్జ్ సెక్రటరీగా సాల్మన్‌రాజు నియమితులయ్యారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఇన్‌స్టిట్యూట్ సెక్రటరీ భీష్మదేవ్ జూలై 31వ తేదీన రిటైర్డ్ అయ్యారు. ఆయన స్థానంలో డీజిల్‌షెడ్ సీనియర్ డీఎంఈ వెంకటకుమార్ ఆదేశాలనుసారం డీజిల్‌షెడ్‌లో సీనియర్ సెక్షన్ ఇంజనీర్‌గా పని చేస్తూ జాయింట్ సెక్రటరీగా కొనసాగుతున్న సాల్మన్‌రాజును నియమించారు. ఈమేరకు మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్ సమక్షంలో సాల్మన్‌రాజు శనివారం ఇన్‌చార్జ్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ డీజిల్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్.కె.జానీమియా, సెక్రటరీ పి.వేదప్రకాశ్, ట్రెజరర్ జి.రాజేశ్వర్, ఆఫీస్ బేరర్స్ యాదగిరి, ఎ.సత్యనారాయణ, నరేశ్ యాదవ్, నాగరాజు, భాస్కర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకుడు పాండు, ఇన్‌స్టిట్యూట్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.